ఘనంగా విజయదశమి వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- రామ్‌లీలా మైదానంలో రావణదహనం
- తిలకించిన వేలాది మంది ప్రజలు

మక్తల్‌టౌన్,అక్టోబర్ 24: విజయదశమి పండుగను సోమవారం మక్తల్ మం డల వ్యాప్తంగా అన్నిగ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆయాగ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం శమీ పూజ చేశారు. విజయదశిమి వేడుకలను పురస్కరించుకొని బ్రాహ్మనవాడీలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సతీమణి సుచరితారెడ్డి ప్రత్యేకపూజలు చేశారు. సాయంత్రం రామ్‌లీలా మైదానంలో నిర్వ హించిన శమీపూజలో ఎమ్మెల్యే చిట్టెం దం పతులు పాల్గొన్నారు. శమీ పూజ అనంత రం రావణ దహన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది తరలివచ్చారు. రావణదహన కార్యక్రమం సందర్భంగా మక్తల్ పట్టణం యాదవ్‌నగర్ కాలనీకి చెందిన యువకులు స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయం నుంచి రాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు, రావణాసుర వేష దారణతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ప్రజలు ఒకరికొకరు జమ్మి పత్రం ఇచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, అక్టోబర్ 24 : మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో కాషాయ జెండాతో శోభయాత్ర నిర్వహించారు. సాయంత్రం స్థానిక బసవన్న కట్ట వద్ద నిర్వంచిన కార్యక్రమంలో వక్తలు పండుగ విషిష్టత గురించి ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో పురోహితులు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిపత్రాన్ని ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, ఆర్యసమాజ్ సభ్యులు బాలరాజ్ ఆర్య, పవన్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, పద్మారెడ్డి, నర్సింగప్ప, జ్ఞానేశ్వర్, భీంరావు, కేశవరావు, చందూలాల్, బిజ్వారం మహేశ్‌గౌడ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

రావణ దహనం చేస్తున్న దృశ్యం

అమరచింతలో..

అమరచింత, అక్టోబర్ 24: మండలంలో దసరా పండుగను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆయా గ్రామా ల్లోని మండపాల్లో ప్రతిష్టించిన దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం భజభజంత్రీలతో జమ్మిచెట్టుకు వద్ద ర్యాలీగా వెళ్లి షమీ పూజ చేసి ఒకరికొకరుపండుగ శుభకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం వివిధ కూల సంఘాల పెద్దలు ఇంటింటికి తిరుగి వచ్చే నెల మూడో వారంలో మండల కేంద్రంలో నిర్వహించే బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

మక్తల్‌లో శమీపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులు

ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు, అక్టోబర్ 24: మండలంలో దసరా వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో దసరా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రియాదవ్ దంపతులు శమీపూజ చేశారు. అనంతరం నిర్వహించిన రావణ సంహార కార్యక్రమం ఆకట్టుకున్నది. కార్యక్రమాల్లో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

నర్వలో...

నర్వ, అక్టోబర్ 24: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం దసరా పండగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆల యాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయం త్రం ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శమీ పూజ చేశారు. అనంతరం ఒకరికొకరు జమ్మి(బంగారం) ఇచ్చి పుచ్చుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కృష్ణలో..

కృష్ణ, అక్టోబర్ 24 : మండలంలో దసరా వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గురుజాల, హిందూపూర్, గుడెబల్లూర్ గ్రామాల్లో జెడ్పీటీసీ అంజనమ్మ పాటిల్, ఎంపీపీ పూర్ణిమపాటిల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరికొకరు శుభకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు మండలం బిజ్వారంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

అమరచింతలో శమీ పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు

ఆత్మకూర్‌లో రావణ దహనంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు

యువత చేతుల్లోనే దేశభవిష్యత్

- చిట్టెం చాణిక్యారెడ్డి

చాణిక్యారెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్ కళావతి

మక్తల్‌టౌన్, అక్టోబర్ 24: యువత చేతుల్లోనే దేశభవిష్యత్తు ఆదారపడి ఉందని, యువకులు ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చిట్టెం చాణిక్యారెడ్డి అన్నారు. మక్తల్ మండలం గుర్లపల్లి గ్రామంలో దుర్గామాతకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, యువకులు ఆలోచించి ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆరెస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. అనంరతం చిట్టెం చానిక్యారెడ్డిని సర్పంచ్ కళావతి చంద్రశేఖర్ సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాల్‌రెడ్డి , అశోక్, గ్రామస్తులు తదితరులు న్నారు.

ముగిసిన దేవీశరన్నవరాత్రోత్సవాలు

- దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం

ఊట్కూర్, అక్టోబర్ 24 : మండలంలో దేవీశరన్న వరాత్రోత్సవాలు మంగవారం ముగిశాయి. ఈ సంద ర్భంగా ఊట్కూర్, బిజ్వారం, పులిమామిడి గ్రామాల్లో నెలకొల్పిన మండపాల్లో దుర్గాదేవికి భక్తులు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాల్లో ఊరేగిస్తూ సమీప చెరువులో నిమ్మజనం చేశారు. బిజ్వారంలో త్రిశక్తి పీఠం గురువు ఆదిత్యపరాశ్రీ ఆధ్వర్యంలో మాత భక్తులు దాండియా నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఆయా గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాతను కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

ఊట్కూర్‌లో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

నర్వలో..

నర్వ, అక్టోబర్ 24: మండల కేంద్రంతో పాటు లంకాల, జంగం రెడ్డిపల్లి, బెక్కర్‌పల్లి, కల్వాల, సీపూర్ తదితర గ్రామా ల్లో 9 రోజుల పాటు పూజలందుకున్న దుర్గామాతను మంగళవారం నిమ్మజనం చేశారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వాహకులు సంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

లంకాలలో నిమజ్జనానికి తరలిస్తున్న దుర్గమాత విగ్రహం

కృష్ణలో...

కృష్ణ, అక్టోబర్ 24: మండలంలోని గుడెబల్లూర్ ఏర్పాటు చేసిన దుర్గామాతకు భక్తులు, నాయకులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయం త్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవమ్మ, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాళికామాతను దర్శించుకున్న ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్

అమరచింత, అక్టోబర్ 24: దసరా పండుగను పురస్కరించుకుని సోమవారం ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రియాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌లో ఉన్న కాళికామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కాళికామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం నిర్వహకులు నాగేశ్వర్‌రెడ్డి వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాటికొండ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జూరాల కాలువలో యువకుడి గల్లంతు

ఆత్మకూరు, అక్టోబర్ 24: ప్రియదర్శిని జూరాల ఎడమ కాలువ లో యువకుడు గల్లంతైన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు అమరచింతకు చెందిన జాఫర్ సమీ(22) ఆత్మకూరు పట్టణం సమీపంలోని జూరాల ఎడమకాలువ వద్ద బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి కొట్టుకపోయాడు. గుర్తించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు ఆచూకీ కనబడకపోవడంతో గ్రామస్తులు పెద్దసంఖ్యలో కాలువవద్దకు చేరుకొని ముమ్మరంగా గాలిస్తున్నారు.

జాఫర్‌సమీ (ఫైల్)